



పోలీసులకు చేతులెత్తి మొక్కుతున్న నిరుద్యోగులు

నిరుద్యోగుల నిరసనాగ్ని

మెగా డీఎస్సీ కోసం రోడ్డెక్కిన ఆశావహులు

- అవనిగడ్డలో రాస్తారోకో
- గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్
- చెప్పుతో చెంపలు వాయించుకుని నిరసన
- పోలీసులు కాళ్లు పట్టుకుని వేడుకోలు..
- మద్దతుగా నిలిచిన టీడీపీ, జనసేన నేతలు

నిరుద్యోగులు రోడ్డెక్కారు. అధికారంలోకొచ్చిన వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని హామీ ఇచ్చి గెలిచిన సీఎం జగన్.. నాలుగున్నరేళ్లయినా తమను పట్టించుకోకుండా మోసం చేశారని ఆగ్రహించారు. 'పోయాం.. మోసం..' అంటూ ఏపీ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. ఒక చేత్తో ప్లకార్డులతో, మరో చేతితో చెప్పు తీసుకుని తమ చెంపలు వాయించుకుంటూ నిరసన తెలిపారు. వీరికి టీడీపీ, జనసేన నేతలు మద్దతు తెలిపారు.

అవనిగడ్డ, జనవరి 4 : మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు ఆందోళన బాట పట్టారు. అవనిగడ్డ వంతెన సెంటర్‌కు ఒక్కసారిగా చొచ్చుకొచ్చి రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించారు. మెగా డీఎస్సీ వెంటనే వేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. అనుమతి లేకుండా రాస్తారోకో నిర్వహిస్తున్నారని అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ నేతృత్వంలో అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి, కోడూరు మండలాల పోలీసు సిబ్బంది హెచ్చరించారు. అరగంట అసౌకర్యానికే మీరు ఇంతగా బాధపడుతుంటే నాలుగున్నరేళ్లుగా లక్షలాది మంది నిరుద్యోగులు తమ తల్లిదండ్రుల స్వేదంతో శిక్షణ పేరుతో విలువైన సమయం కోల్పోతున్న తమ పరిస్థితి ఏమిటని డీఎస్సీ ఆశావహులు పోలీసులను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతిలో మోసపోయినందుకు తమను తామే చెప్పులతో కొట్టుకుంటున్నామని డీఎస్సీ ఆశావాహులు మూకుమ్మడిగా చెప్పులు పైకెత్తి చెంపలు వాయించుకుని జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ నేతృత్వంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి రాస్తారోకోను భగ్నం చేసేందుకు ప్రయత్నించారు. నిరసన తెలుపుతున్న వారిని పక్కకు ఈడ్చివేశారు. రాస్తారోకోను విరమించకుంటే కేసులు పెడతామని డీఎస్పీ హెచ్చరించారు. అరగంటకుపైగా పోలీసులకు, డీఎస్సీ ఆశావాహులకు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అవనిగడ్డ వంతెన సెంటర్ మొత్తం ఉద్రిక్తత నెలకొంది.

పోలీసుల కాళ్లు పట్టుకుని నిరుద్యోగుల వేడుకోలు..

నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వకుండా చేసిన మోసానికి తాము రోడ్డు ఎక్కితే తమ పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ఎలా అని పలువురు నిరుద్యోగులు చేతులెత్తి పోలీసులకు మొక్కుతూ వారి కాళ్లపై పడి ప్రాధేయపడ్డారు. చివరకు వారికి మద్దతుగా వచ్చిన టీడీపీ, జనసేన నేతలు, రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ ముఖ్యనేతలు నిరుద్యోగులకు సర్ది చెప్పడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ షేక్ సిద్ధిక్, జేఏసీ నేతలు పవన్ యాదవ్, గంగాధర్, సుధాకర్ తదితరులు నేతృత్వం వహించారు.

రాజకీయ పార్టీల మద్దతు

నిరుద్యోగుల ఆందోళనకు అవనిగడ్డ నియోజకవర్గ జనసేన, టీడీపీ నేతలు మద్దతుగా నిలిచాయి. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ నేతృత్వంలో టీడీపీ నాయకులు యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, యలవర్తి చిన్నా, జనసేన పార్టీ తరపున గుడివాక శేషుబాబు ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను కలిసి మెగా డీఎస్సీ విడుదల చేయాలని కోరుతూ ప్లకార్డులు చేతపట్టుకుని వారికి మద్దతు తెలిపారు. అవనిగడ్డలో ఆందోళన కార్యక్రమం అనంతరం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడారు. యువత భవితను (మిగతా 6లో..)



ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వెనుక రహదారిని ఆక్రమించి ప్లాట్లుగా విడగొట్టిన స్థలం

- మచిలీపట్నంలో మున్సిపాలిటీ స్థలం ఆక్రమణ
- ఫుడ్‌కోర్టు పేరిట రోడ్డు పక్కన స్థలం ప్లాట్లుగా విభజన
- వ్యాపారుల నుంచి వసూళ్లు
- అంతా ఎమ్మెల్యే సన్నిహితుడి కనుసన్నల్లోనే..
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కార్పొ'రేట్'ర్లు

మచిలీపట్నంలో ఫుడ్‌కోర్టు పేరిట స్థానిక కార్పొరేటర్లు భారీ వసూళ్లకు దిగారు. ఏకంగా రహదారిని ఆక్రమించేసి, షాపులుగా విడదీసేసి, ఒక్కో షాపునకు రూ.లక్ష వసూలు చేసి, స్థలాలు కేటాయించేసి జేబులు నింపుకొన్నారు. కొద్దిరోజుల్లో పాలకవర్గం ముగియనుండటంతో భారీ ఎత్తున పథక రచన చేసి బ్రహ్మాండంగా దండుకున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నం లక్ష్మీటాకీస్ సెంటరులోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వెనుకభాగంలో మచిలీపట్నం బైపాస్ రోడ్డు నుంచి మచిలీపట్నం మార్కెట్ యార్డు మీదుగా పెడనను కలిపే రహదారిపై అధికార పార్టీ నాయకుల కన్నుపడింది. అత్యంత ఖరీదైన ఈ ప్రాంతంలో ఉన్న రహదారి వెంబడి ఫుడ్‌కోర్టును ఏర్పాటు చేయాలని అధికార పార్టీ నాయకులు నిర్ణయించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆరితేరిన కొందరు వైసీపీ కార్పొరేటర్లు ఈ రహదారికి ఇరువైపులా ఉన్న ఖాళీ జాగాను ఆక్రమించేశారు. ఇక్కడ ఫుడ్‌కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి, షాపులు ఏర్పాటు చేసుకునేవారు తమను సంప్రదించాలని ప్రచారం చేశారు. షాపులు ఏర్పాటుచేస్తే రోజుకు వేలాది రూపాయలు వెనకేసుకోవచ్చని చిరువ్యాపారుల్లో ఆశలు కల్పించారు. రహదారికి ఇరువైపులా ఉన్న జాగాను 13 అడుగుల వెడల్పు, 15 అడుగుల పొడవుతో ప్లాట్లుగా విభజించి నెంబర్లు కేటాయించారు. అనుకున్నదే తడవుగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించారు.

ముందుగానే వసూళ్లు

ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వెనుక భాగంలోని రహదారి వెంబడి విద్యుత్ స్తంభాలకు మున్సిపాలిటీ ద్వారా ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేశారు. ఇక్కడ వ్యాపార కూడలి ఏర్పాటవుతుందనే భూమ్‌ను సృష్టించారు. దీంతో ఈ రహదారి వెంబడి షాపులు దక్కించుకునేందుకు వచ్చిన వారి నుంచి కార్పొరేటర్లు ముందుగానే లక్షలాది రూపాయలు వసూలు చేసి మూటగట్టేశారు. నగదు ఇచ్చిన వారి పేర్ల ఆధారంగా చీటీలు రాసి, లాటరీ తీసి షాపులు కేటాయించారు. ఇక నుంచి ఈ స్థలం మీదేనని, విచ్చలవిడిగా వ్యాపారం చేసుకోవచ్చని అభయమిచ్చేశారు. దీంతో నూతన సంవత్సరం రోజున ఇక్కడ బిర్యానీ పాయింట్లు, ఇతర తినుబండారాల షాపులు ఏర్పాటు చేశారు. తోపుడు బళ్లు కాదని, బడ్డీలను శాశ్వత పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని, ఏమైనా జరిగితే మేం అండగా ఉంటామని వైసీపీ కార్పొరేటర్లు షాపులు దక్కించుకున్న వారికి సూచించారు. స్థానిక ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితంగా ఉండే కార్పొరేటర్ ఒకరు ఈ రహదారికి ఇరువైపులా ఉన్న జాగాను ఆక్రమించగా, మాజీ ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి లాటరీ తీసి మరీ షాపులను కేటాయించారు.

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

మున్సిపల్ రహదారికి ఇరువైపులా ఉన్న జాగాను ఆక్రమించి, (మిగతా 6లో..)

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., విజయవాడ
40-4-5ఎ, జాస్తి వెంకటరత్నంవీధి, మేవర్ ఫుడ్ ప్లాజా ఎదుట, టిక్కిల్ రోడ్, విజయవాడ-10.
0866 2472530, 9494796530, swasakthicoop.bank@gmail.com

ఋణగ్రహీతకు నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని 13(2) క్రింద దిగువ వారికి

1) టు
సూరపనేని శేషు కుమార్, తండ్రి: గోపాల కృష్ణ, ఫ్లాట్ నెం. 502, పొట్లూరి రెసిడెన్సీ-3, పెనమలూరు పోలీస్ స్టేషన్ ఎదురు, కానూరు, విజయవాడ-7.

హామీదారు:
సూరపనేని సుధా రాణి భర్త: శేషు కుమార్, ఫ్లాట్ నెం. 502, పొట్లూరి రెసిడెన్సీ-3, పెనమలూరు పోలీస్ స్టేషన్ ఎదురు, కానూరు, విజయవాడ-7.

అర్యా, క్రెడిట్ సౌకర్యాలు విజయవాడ బ్రాంచిలో
మేము మా బ్యాంకు ద్వారా క్రెడిట్ సౌకర్యాల అంశాలను సూచిస్తాము. పైన పేర్కొన్న మంజూరుకు అనుగుణంగా మీరు పొందారు మరియు దీని కోసం భద్రతను అందించిన తర్వాత క్రెడిట్ సౌకర్యాలను ఉపయోగించడం ప్రారంభించారు. వివిధ ఋణ / క్రెడిట్ సదుపాయ ఖాతాలలో ప్రస్తుతం ఉన్న బకాయిలు మరియు అటువంటి బాధ్యత కోసం సృష్టించబడిన భద్రతా ఆసక్తులు క్రింది విధంగా ఉన్నాయి.

స్వభావం మరియు సౌకర్యం రకం	పరిధి	వడ్డీరేటు	ఋణం ఇప్పటికి (వడ్డీ మరియు ఛార్జీలు) 31-10-2023 వరకు	సెక్యూరిటీల సంక్షిప్త వివరణతో భద్రతా ఒప్పందం
ఓవర్ డ్రాఫ్ట్	25,00,000/-	15.00%	48,41,072/-	-
మొత్తం	25,00,000/-		48,41,072/-	-

తనఖా పెట్టిన ఆస్తి
1. కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గంగూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని గంగూరు గ్రామ ఆర్.యస్. నెం. 198/1ఎ, 198/1బి, 168/2, ప్లాట్ నెం. 75&76రు దాఖలా చ॥గ॥ 300.00లలోని ఇంటి స్థలమునకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 93&94; దక్షిణం: 40 అడుగుల వెడల్పుగల రోడ్డు; పడమర: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: ప్లాటు నెం. 77.
2. 31-10-2023 నాటికి బ్యాంకుకు మీ బాకీ రూ. 48,41,072/- (నలభై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల డెబ్బై రెండు మాత్రమే). పైన పేర్కొన్న బకాయిలు 31-10-2023 వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ఉంటాయి.
3. మీకు తెలిసినట్లుగా, మీరు 30-09-2023తో ముగిసిన త్రైమాసికానికి పై ఋణాలు / బకాయిలపై వడ్డీ చెల్లింపులో డిఫాల్ట్‌లకు పాల్పడ్డారు. మీరు చెల్లించని కారణంగా ఓవర్ డ్రాఫ్ట్ చెల్లింపులో కూడా డిఫాల్ట్ అయ్యారు.
4. మీరు చేసిన డిఫాల్ట్‌ల ఫలితంగా, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా మీ లోన్ ఖాతా ది. 01-04-2016న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మా పదే పదే అభ్యర్థనలు మరియు డిమాండ్ ఉన్నప్పటికీ మీరు వాటిపై వడ్డీతో సహా మీరిన ఋణాలను తిరిగి చెల్లించలేదు.
5. పైన పేర్కొన్న పేరా1లో పేర్కొన్న వివిధ సెక్యూరిటీల ద్వారా సక్రమంగా భద్రపరచబడిన క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి మీ బాధ్యతలను తీర్చడంలో మీ అసమర్థత మరియు మీ ఖాతాను పనిచేయని ఆస్తిగా వర్గీకరించడం, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (2) కింద మేము మీకు నోటీసు ఇస్తున్నాము మరియు రూ. 48,41,072/- (నలభై ఎనిమిది లక్షల నలభై ఒక్కవేల డెబ్బది రెండు రూపాయలు మాత్రమే) మొత్తంగా చెల్లించి మీ బాకీ తీర్చవలసినదిగా కోరుతున్నాము. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు పై పేరాలో పేర్కొన్న విధంగా చెల్లించవలసినదిగా కోరుతున్నాము. చెల్లింపు తేదీ వరకు పై మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లించడంలో విఫలమైతే, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) కింద అన్ని లేదా ఏదైనా హక్కులను వినియోగించుకోవడానికి మాకు స్వేచ్ఛ ఉంటుందని మేము మీకు నోటీసు ఇస్తున్నాము, దయచేసి గమనించండి.
6. దయచేసి గమనించండి. పూర్తిగా చెల్లించే వరకు ప్రతి క్రెడిట్ సదుపాయానికి పై పేరా 1లో పేర్కొన్న రేట్ల వద్ద వడ్డీ పెరుగుతూనే ఉంటుంది.
7. పైన పేర్కొన్న 1వ పేరాలో పేర్కొన్న సురక్షిత ఆస్తుల విక్రయం, లీజు లేదా ఇతర పద్ధతిలో (సాధారణ వ్యాపారంలో కాకుండా) బదిలీ చేయకుండా మీరు నిషేధించబడిన ఈ చట్టంలోని సబ్-సెక్షన్ 13కి మేము మీ దృష్టిని ఆహ్వానిస్తున్నాము. మా ముందస్తు వ్రాతపూర్వక అనుమతి పొందకుండా ఆస్తులను బదిలీచేయకూడదు. పైన పేర్కొన్న చట్టంలోని సబ్-సెక్షన్ 13 (13)లో ఉన్న పై నిబంధనను పాటించక పోవడం చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరమని మేము తెలియజేస్తున్నాము.
8. బ్యాంకు ద్వారా చెల్లించే అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయిల మొత్తాన్ని మీరు చెల్లించినట్లయితే మీరు సురక్షితమైన ఆస్తులను రిడీమ్ చేసుకునే పరంగా పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)కి మేము మీ దృష్టిని మరింతగా ఆహ్వానిస్తున్నాము, పబ్లిక్ వేలం / ఆహ్వానించే కొటేషన్లు / టెండర్ / ప్రైవేట్ ఒప్పందం కోసం నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఎప్పుడైనా పైన పేర్కొన్న విధంగా నోటీసును ప్రచురించిన తర్వాత సురక్షితమైన ఆస్తులను రిడీమ్ చేసుకునే మీ హక్కు అందుబాటులో ఉండదని దయచేసి గమనించండి.
9. దయచేసి ఈ డిమాండు నోటీసు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉందని మరియు మాకు చెల్లించాల్సిన మొత్తాలకు సంబంధించి తదుపరి డిమాండ్‌లు చేసే హక్కుతో సహా, పరిమితి లేకుండా మేము కలిగి ఉన్న ఏదైనా ఇతర హక్కులు లేదా పరిష్కారాల మినహాయింపుగా భావించబడదని గమనించండి.

తేది: 04-01-2024
ప్రదేశము: విజయవాడ.
అధీకృత అధికారి
ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.

జేసీగా గీతాంజలి శర్మ



- యూపీ ఐఏఎస్ క్యాడర్ పరాజిత సింగ్

- 6లో..

భవన యజమానులకూ తుఫాన్ పరిహారం!

- రూ. 10 వేలు చెక్కులు ఇచ్చిన ఎమ్మెల్యే
- చక్రం తిప్పిన వైసీపీ నేత

- 6లో..

SUIT SUMMONS
IN THE COURT OF IV ADDL. JUNIOR CIVIL JUDGE :: VIJAYAWADA
O.S. 2071 OF 2022

Between:
STATE BANK OF INDIA, Vijayawada ..... Plaintiff
And
Vaka Suvartha, wife of Late Srinivasa Rao, Residing in D.No.2-370-5, Sivalayam St., Chinthaguntapalem, Machilipatnam. ..... Defendant

Defendant take suit summons in the above sujit filed against you, by the bank for realization of the suit amount of Rs.6,17,224/- under the loan account No.3918373622 of your husband deceased Vaka Srinivasa Rao and the said suit stands posted to 23.01.2024 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 am, personally or through an advocate. Else next step follows.

// By Order //

T.V.N. VASUDEVA RAO,
Advocate for Plaintiff

NOTICE
IN THE COURT OF IV ADDL. JUNIOR CIVIL JUDGE :: VIJAYAWADA
I.A.960 OF 22 IN O.S.2071 OF 22

Between:
STATE BANK OF INDIA, Vijayawada ..... Petitioner
And
Vaka Suvartha, wife of Late Srinivasa Rao, Residing in D.No.2-370-5, Sivalayam St., Chinthaguntapalem, Machilipatnam. ..... Respondent

Respondent take notice in the above suit filed against you by the Petitioner-bank for attachment of death benefits of deceased Sri Vaka Srinivasa Rao and the said I.A.960/2022 stands posted to 23.01.2024 for appearance of respondent at 10.30 am before this Hon'ble Court on that day. Else next step follows.

// By Order //

T.V.N. VASUDEVA RAO,
Advocate for Petitioner





'కబడ్డీ' ఆడతాం..

పోలీసుల అరెస్టులకు అదరలేదు. అధికారుల బెదిరింపులకు భయపడలేదు. ప్రభుత్వ హెచ్చరికలకు లొంగలేదు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా సాగుతున్న సమ్మెలో అలుపెరుగకుండా పోరాడుతున్న అంగన్వాడీలు గురువారమూ బందరులోని శిబిరంలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. జీతాలు పెంచకపోతే మహిళలు ప్రభుత్వంతో కబడ్డీ ఆడాల్సి వస్తుందనే సంకేతంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు కబడ్డీ ఆడి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. - మచిలీపట్నం టౌన్



అక్షరారోగ్యం

- తొలిసారి ఆరోగ్యంపై రచనల వెల్లువ
- సరళమైన భాషలో వైద్య విజ్ఞానం

- 6లో..







అక్షరారోగ్యం

» తొలిసారి ఆరోగ్యంపై రచనల వెల్లువ » సరళమైన భాషలో వైద్య విజ్ఞానం



ఆరోగ్యం.. మనిషి జీవితంలో ఆరోగ్యం ఎంత విలువైనదో ప్రతి ఒక్కరికీ తెలుసు.. దైనందిన జీవనంలో నేడు ఒత్తిడికి గురై అనేకమంది చిన్న వయసులోనే రుగ్మతల బారిన పడుతున్నారు. వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే వ్యాధులపట్ల సరైన అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరం.. అంటే ఇది అందరికీ సాధ్యమయ్యే పనికాదు. ఆర్థిక స్థోమత ఉన్నవారు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంటే.. ఇంటిపట్టున ఉండే మహిళలు, కాయకష్టం చేసుకునే పేదలు తమ ఆరోగ్యంపై సరైన అవగాహన లేక వాధుల బారిన పడుతున్నారు. ఇటువంటి వారికోసం నిపుణులైన వైద్యులచే పుస్తక రచనలు ఈసారి పుస్తకమహోత్సవంలో కొలువుదీరాయి.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

'మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి.. ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని జాగ్రత్త పడండి' అంటూ ఆరోగ్య విజ్ఞాన రచనలు అప్రమత్తం చేస్తున్నాయి. పుస్తక మహోత్సవంలో ఈసారి ఆరోగ్య రచనలతో పుస్తకాల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఉరుకులు పరుగుల జీవితంలో అనేక రుగ్మతలు మనుషుల్ని వెంటాడుతున్నాయి. చిన్న సమస్యే కదా అని తేలిగ్గా తీసుకుంటే.. భవిష్యత్తులో అవి ప్రాణాంతకంగా మారుతున్నాయి. హైబీపీ, షుగర్, ఊబకాయం, గుండెజబ్బులు, కేన్సర్ వంటివి అంత తొందరగా బయట పడవు. ఇటువంటి దీర్ఘకాలిక వ్యాధులను సరైన సమయంలో గుర్తించగలిగితే వాటి నుంచి బయట పడవచ్చు. నిపుణులైన వైద్యులు అక్షర రూపంలోకి మరల్చిన కొన్ని రచనలు ఈసారి పుస్తక మహోత్సవంలో కొలువుదీరాయి. వీటిలో 'ఆరోగ్య విజ్ఞాన ప్రచురణలు' ఒకటి. ఒకటో నెంబర్ స్టాల్‌లో సులభంగా అర్థం చేసుకోగలిగే పుస్తకాలు ఉన్నాయి. ఈ రచనలు వాడుక భాష తెలుగులో తీసుకువచ్చారు. 'పంచదార, ఆహారం మంచి-చెడు, ఉప్పు ముప్పే కాదు, కేన్సర్ కోడ్, మధుమేహం, ఊబకాయం, ఆహారం-ఆరోగ్యం, ఒకప్పుడు డయాబెటిస్ ఉండేది' వంటి పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటితో పాటు బరువు తగ్గేందుకు సులువైన మార్గాలు, పిండి పదార్థాలు-హాని కరం, మందులు లేకుండా మధుమేహం నుంచి బయటపడే మార్గం. ఇన్సులిన్ గురించి తెలుసుకోవాల్సిన విషయాలు కూడా పుస్తకాల రూపంలో అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఉపవాసం పుస్తకం ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ ప్రముఖ వైద్యులు జాసన్ ఫంగ్, గ్యారీటాబ్స్ తమ రచనలకు పుస్తకరూపం ఇచ్చారు.

పాకిస్తాన్ స్టోరీస్.. హాట్ సేల్స్



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : దాయాది దేశం పాకిస్తాన్ గురించి తెలుసుకోవాలన్న కుతూహలం అందరికీ ఉంటుంది. ఉగ్రవాదం మాట పక్కన పెడితే అదో అందమైన, సంస్కృతి సంప్రదాయాలు కలిగిన దేశం. గ్రామీణ నేపథ్యం కలిగిన ప్రాంతం ఎక్కువగా ఉంటుంది. అక్కడి జాతులు, తెగలు, కళలు, వారి జీవనశైలి అద్భుతమనే చెప్పాలి. పాకిస్తాన్‌కు సంబంధించిన అంశాలను సృజించే జీవనశైలి అద్దం పట్టేలా, ఆ దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను తెలియజెప్పేలా కేంద్ర సాహిత్య అకాడమీ అనువదించిన పుస్తకాలను పుస్తక మహోత్సవంలో ప్రదర్శిస్తోంది. పాకిస్తాన్ నేపథ్యంతో కూడిన 'పాకిస్తాన్ కథానికలు, ఎన్ని పాకిస్తానులు' పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా వచ్చిన ఈ పుస్తకాలు హాట్ కేక్‌లా అమ్ముడు పోతున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు.

ఫిక్షన్ బామ్మలు..

» డిటెక్టివ్, ఫాంటసీ పుస్తకాలకు క్రేజు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఫిక్షన్ నవలలపై బామ్మలు మనసు పారేసుకుంటున్నారు. ఈసారి పుస్తక మహోత్సవంలో బామ్మలు కొనుగోలు చేసే పుస్తకాలలో ఎక్కువగా ఫిక్షన్ నవలలే ఉంటున్నాయి. నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. పుస్తక మహోత్సవంలో తమకు నచ్చిన ఫిక్షన్ పుస్తకాల కోసం కలియతిరుగుతున్నారు. ఈసారి అత్యధికంగా అమ్ముడుపోతున్న పుస్తకాలు కూడా ఇవే కావటం గమనార్హం. ఫిక్షన్ కథలు చదువుతుంటే.. మనం ఏకంగా కాల్పనిక సమాజంలోకి వెళ్లిపోతాం. ఇలాంటివి త్రీడీ షోలలో కనిపించవు. ఫిక్షన్ నవలల్లో మాత్రమే కనిపిస్తాయి. ఆ అనుభవాలను చవిచూస్తాం. ఫిక్షన్ పుస్తకాల కోసం ఎక్కడెక్కడి నుంచో విజయవాడ వస్తుంటారు. వీరిలో బామ్మలు ఎక్కువగా ఉంటున్నారు. వారిలో ఇద్దరిని 'ఆంధ్రజ్యోతి' పలకరించగా.. పేర్లు చెప్పటానికి ఇష్టపడకపోయినా.. ఫిక్షన్స్ అంటే పిచ్చి అని ఈ పుస్తకాలంటే ఎంతో క్రేజ్ అని చెబుతున్నారు. యాభై పుస్తకాలను పది, పదిహేను రోజుల్లో చదివేస్తారట. ఆ తర్వాత వాటిని లైబ్రరీలకు ఇస్తామని చెబుతున్నారు. ఈ ఏడాది సరికొత్త సిరీస్ వచ్చాయి. అనేక ఫాంటసీలతో కూడిన ఫిక్షన్ పుస్తకాలు మధుబాబు రచనలు వచ్చాయి. యద్దనపూడి సులోచనా రాణి, యండమూరి వీరేంద్రనాద్ ఫిక్షన్ నావల్స్ పెద్ద సంఖ్యలో కొలువుదీరాయి. ఈ సారి పుస్తక మహోత్సవంలో 'మరుగు పడిన అద్భుత కథ, మనిషిలో మనిషి, వజ్రాల దీవి, కాలసర్పం, పక్కలో బల్లెం, చాటు మనిషి, కపాల దుర్గం, చిక్కలేదు చిన్నదాని ఆచూకీ, అనైతికం, థ్రిల్లర్, క్షమించు సుప్రియా' వంటి పుస్తకాలు కొత్త ప్రచురణలతో వచ్చాయి. వీటిలో ఎక్కువగా డిటెక్టివ్ కథలతో కూడిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు.

తెలుగు సాహిత్యానికి సోమేపల్లి విశేష కృషి

విజయవాడ కల్చరల్ : తెలుగు సాహిత్యానికి సోమేపల్లి విశేష కృషి చేశారని కవి చలపాక ప్రకాష్ అన్నారు. గురువారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై సోమేపల్లి వెంకట సుబ్బయ్య సంస్మరణ సభ నిర్వహించారు. కవిగా తన సాహిత్య ప్రయాణాన్ని ప్రారంభించి, సంపాదకుడిగా, కవిత్వ దోహదకారిగా సోమేపల్లి తెలుగు యువకవులకు అండగా నిలిచారన్నారు. నానీల ప్రక్రియను ప్రారంభించి యువ కవులను ప్రోత్సహిస్తూ నానీల చిన్నన్నగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కీర్తిని పొందారన్నారు. తాను వెలుగులోకి రావడం కన్నా, పలువురు కవులను వెలుగులోకి తేవడానికే ఆయన ప్రాధాన్యమిచ్చారన్నారు. చిన్న కథల పోటీలు పెట్టి పాఠకులను ఆకట్టుకొనే విధంగా రాయించి ప్రతిభగలిగిన యువ కళాకారులకు జాతీయ స్థాయిలో సోమేపల్లి పురస్కారాలను 14 సంవత్సరాలుగా అందచేస్తూ వచ్చారన్నారు. గోళ్ల నారాయణరావు, మనోహర్‌నాయుడు, ఆంజనేయరాజు, శ్రీవశిష్ఠ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రచనలు హిందీ అనువాదాలు చేయాలి

ఇతర భాషల రచనలు తెలుగులోకి అనువాదాల కంటే, తెలుగులోంచి ఇతర భాషల్లోకి అనువాదాలు పెరగాలని ప్రముఖ రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చెప్పారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్య అకాడమీ అవార్డు పొందిన దేవీప్రియ తెలుగు కవిత్వం 'గాలి రంగు' పుస్తకానికి హిందీ అనువాదం 'హవా కా రంగ్'ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగులో జరుగుతున్న అద్భుతమైన సాహిత్య సృష్టిని దేశమంతటికీ చేర్చాల్సిన బాధ్యత కూడా తెలుగువాళ్లే తీసుకోవాలన్నారు. దక్షిణ భారతీయ హిందీ ప్రచార సభ విజయవాడ శాఖ ప్రతినిధి పేరిశెట్టి శ్రీనివాసరావు కవిత్వ తీరుతెన్నులు భారతీయ కవిత్వంలో వస్తున్న మార్పుల గురించి మాట్లాడారు. అనువాదం కంటే రెండు భాషా సమాజాల మధ్య సేతువుగా పనికి వస్తుందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వెన్నా వల్లభరావు మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు రచనలను అనువాదం చేసే ప్రక్రియలో అన్ని భాషల కంటే ప్రధానంగా హిందీ భాషలో ముందుగా అనువాదం చేయడం వల్ల తెలుగు రచన త్వరగా దేశవ్యాప్తం అవుతుందన్నారు.



పాలస్తీనా సమస్యలపై వాస్తవాలు తెలుసుకోవాలి

ప్రపంచంలో సామ్రాజ్యవాద అమెరికా దాష్టికాన్ని గురించి తెలుసుకోవాలంటే ప్రజలంతా పాలస్తీనా సమస్యపై వాస్తవాలు తెలుసుకోవాలని సాహితీవేత్త బుడ్డిగ జమిందార్ అన్నారు. పుస్తక మహోత్సవం ఎనిమిదవ రోజు గురువారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై ఎన్.వేణుగోపాల్ రాసిన పాలస్తీనా స్వేచ్ఛకై గళమెత్తుదాం, సీఎస్సార్ ప్రసాద్ రాసిన మండిస్తూ మండే గాజా, జీవీ సత్యనారాయణమూర్తి రాసిన నెలలేని దేశం అనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించిన సందర్భంగా గత మూడున్నర నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనాల మధ్య జరుగుతున్న ఘోర యుద్ధంపై మేధావుల స్పందనను ఈ పుస్తకాలు రికార్డు చేసి ప్రజల ముందుకు తెచ్చామన్నారు. రచయితలు ముగ్గురూ పాలస్తీనా సమస్యపై మాట్లాడారు. భారతీయులంతా పాలస్తీనీయులకు మద్దతివ్వాలని కోరారు.

నేడు	
	2 గం. క్రియేటివ్ రైటింగ్ వర్క్‌షాపు
	6 గం. పాఠశాల చిన్నారులకు క్విజ్

'తత్వశాస్త్ర మేరు శిఖరం సచ్చిదానందమూర్తి'


కారుమబ్బులు వ్యాససంపుటిని ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, బుద్ధప్రసాద్, వెలగా జోషి

విజయవాడ కల్చరల్, జనవరి 4 : భారతీయ తత్వశాస్త్ర మేరు శిఖరం సచ్చిదానందమూర్తి అని ప్రముఖ రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై తత్వవేత్త పద్మవిభూషణ్ కొత్త సచ్చిదానందమూర్తి రచించిన 'కారుమబ్బులు' వ్యాససంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనసులోతుల్లో తలెత్తే వేదనలకు కారణాలు, సమాధానాల వెతుకులాటను బాధ్యతగా చేపట్టి చివరిదాకా కొనసాగించిన తత్వవేత్త కొత్త సచ్చిదానందమూర్తి అని, తన మనస్సులో తలెత్తిన ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతూ ఆ ప్రయత్నంలో చిన్న వయస్సులోనే ప్రపంచంలోని ప్రధాన తాత్విక చింతనలన్నిటినీ అధ్యయనం చేసి వాటిని అందరికీ అర్థమయ్యే రీతిలో రచించి, బోధించిన సచ్చిదానందమూర్తి జాతి గర్వించదగిన తత్వవేత్త అన్నారు. సచ్చిదానంద మూర్తి విశిష్టతను, రచనలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం వుందని ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ అన్నారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ, భారతీయ, ఆధ్యాత్మిక, వేదతత్వ శాస్త్రం గురించి తెలుసుకోవాలంటే సచ్చిదానందమూర్తి రచనలు తప్పనిసరిగా చదవాలన్నారు. కార్యక్రమంలో సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ జంపాల రాజేష్ సభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ వెలగా జోషి, ప్రొఫెసర్ కొత్త రమేష్, డాక్టర్ సురేంద్ర సభలో పాల్గొన్నారు.

స్త్రీ హక్కుల కోసం పోరాడిన ధీరవనిత సుధా భరద్వాజ


'ఉరి గది నుండి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కాత్యాయనీ విద్మహే, సుంకర రాజేంద్రప్రసాద్

విజయవాడ కల్చరల్ : జాతీయస్థాయిలో స్త్రీల హక్కులు, సామాన్యుల కోసం పోరాడిన ధీరవనిత సుధా భరద్వాజ్ అని ప్రముఖ రచయిత్రి కాత్యాయనీ విద్మహే చెప్పారు. గురువారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన 'సుధా భరద్వాజ' రచన 'ఉరి గది నుండి' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. భారతీయ ప్రజల కోసం ఆమె అమెరికన్ పౌరసత్వం వదులుకుని, ఇక్కడ న్యాయవాద వృత్తి చేపట్టారని, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడి ఉరికి సమాన కారాగార శిక్షకు సిద్ధపడిందని ఆమె వివరించారు. ఒక న్యాయవాదిగా నేరస్థులను కాక, నేరాల వెనుక కారణాలను తెలుసుకొని సమాధానాలకు నిరంతరం ప్రయత్నం చేశారన్నారు. కారాగారంలో ఆడవాళ్ల మనఃస్థితులను 'ఉరి గది నుండి' పుస్తకం పూర్తిగా మహిళల కోణంలో విశ్లేషిస్తుందని ఆమె చెప్పారు. సుధా భరద్వాజ్ విలువలను అర్థం చేసుకొని కాపాడాల్సిన అవసరం వుందని ఆమె విజ్ఞప్తి చేశారు. న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, విచారణ ఖైదీలతో భారతీయ జైళ్లు నిండిపోతున్నాయని, వీరిలో అధిక శాతం దళితులు, బహుజనులు వున్నారని వివరించారు. అలాంటి ఖైదీల వెతలను సుధా భరద్వాజ్ తన రచనల్లో ప్రతిఫలించారన్నారు. విరసం బాలసుబ్రమణ్యం, ప్రజాశక్తి బుక్ హౌస్ పూర్వసంపాదకులు కె.ఉషారాణి, స్వరూపరాణి సభలో పాల్గొన్నారు. కె.లక్ష్మయ్య సభను నిర్వహించారు.

క్షేత్రస్థాయి సమస్యలు తెలిపితే పరిష్కారం

» ఎంపీ కేశినేని నాని


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేశినేని నాని

రెడ్డిగూడెం, జనవరి 4 : గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులు ఆయా గ్రామాల్లో నేతలు చెబితే తప్పకుండా కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, దీనిలో భాగంగానే కూనపరాజుపర్వ-రెడ్డిగూడెం రహదారి ఏర్పాటయ్యిందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. పీఎంజీఎస్‌వై నిధులు సుమారు రూ.3.5 కోట్లతో నూతనంగా నిర్మించిన రహదారిని ఆయన వైసీపీ ఎమ్మెల్యే వసంతతో కలిసి ప్రారంభించారు. రూ.3 కోట్లతో రహదారిలో నిర్మించనున్న వంతెనలకు ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పెట్టకున్నా కేంద్రం నుంచి పీఎంజీఎస్‌వై రూ.6.5 కోట్లు నిధులు రప్పించి రహదారి ఏర్పాటుతో పాటు వంతెనలు కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో నీటి అవసరాలు తీర్చేందుకు సుమారు 300 వాటర్ ట్యాంక్‌లు ఇచ్చినట్టు తెలిపారు. గ్రామాల మౌలిక వసతులపై తనకు సమాచారం ఇచ్చే నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), కె.విజయబాబు, జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, పైడిమర్ల కిరణ్‌కుమార్ రెడ్డి, పాలంకి సురేష్ రెడ్డి, వైసీపీ సర్పంచ్ మల్లాది రాణి, జడ్పీటీసీ పాలంకి విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటా పోటీ నినాదాలు

కూనపరాజుపర్వ-రెడ్డిగూడెం రహదారి ప్రారంభోత్సవానికి టీడీపీ నుంచి విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), వైసీపీ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌లు కొత్తరెడ్డిగూడేనికి చేరుకోవడంతో ఆయా పార్టీల కార్యకర్తల పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ దశలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు ఆపసోపాలు పడాల్సి వచ్చింది. ఇరుపార్టీల కార్యకర్తలు నినాదాలతో హోరెత్తిస్తుంటే నాయకులు చక్కగా మాట్లాడుకోవడం కొసమెరుపు.


పనులు పరిశీలిస్తున్న ఆనంద్‌బాబు, చిన్ని, దేవదత్ తదితరులు

చురుగ్గా చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాట్లు

తిరువూరు, జనవరి 4 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పాల్గొనే 'రా కదలిరా' బహిరంగ సభ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. గురువారం స్థానిక అయ్యప్ప దేవాలయం సమీపంలోని బహిరంగ సభ నిర్వాహించేందుకు ఎంపిక చేసిన స్థలంలో బహిరంగ వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటు తదితర పనులకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. పనులను మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, కేశినేని శివనాథ్(చిన్ని) నియోజకవర్గ పరిశీలకుడు చింతాబత్తిన శ్రీనివాస్(చిట్టిబాబు)కోనేరు సురేశ్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు, టీడీపీ, జనసేన శ్రేణులు చంద్రబాబు బహిరంగ సభలో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రజాసంక్షేమ పాలన రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈనెల 7న తిరువూరులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

దాడి కేసులో 34 మందిపై కేసు నమోదు

తిరువూరు, జనవరి 4 : టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన గొడవలో విధి నిర్వహణలో ఉన్న ఎస్‌ఐను గాయపర్చిన ఘటనలో 34 మందిపై కేసు నమోదుచేసినట్టు సీఐ అబ్దుల్ నబి తెలిపారు. స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో కేశినేని నాని, కేశినేని చిన్ని వర్గాల మధ్య వివాదం నెలకొందని, కొందరు చేసిన దాడిలో విధుల్లో ఉన్న ఎస్సై గాయపడ్డాడని, ఈ కేసులో సీసీ పుటేజీ ఆధారంగా కొందరిని గుర్తించి కేసు నమోదు చేశామని, మరికొంతమందిపై కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

హక్కులు హరిస్తున్న ప్రభుత్వాలు

» విజయవాడ ధర్నాచౌక్‌లో కొనసాగిన ఆందోళనలు


విజయవాడ ధర్నాచౌక్‌లో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ధర్నాచౌక్, జనవరి 4 : కార్మిక ఉద్యమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం గర్హనీయమని పలువురు నేతలు మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల ధర్నా 24వ రోజు, మున్సిపల్ కార్మికుల ధర్నా 10వ రోజు గురువారం కొనసాగాయి. ఇటీవల అంగన్వాడీలపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ నల్ల జెండాలు, బ్యాడ్జీలతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో సీఐటీయూ నేతలు సీహెచ్ బాబురావు, సుబ్బరావమ్మ, దోనేపూడి కాశీనాథ్, డీవీ కృష్ణ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం జగన్ కార్మికుల సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్మికులు, ప్రజలను మోసం చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమ్మెకు ముగింపు పలకాలని హితవు పలికారు. లేకుంటే రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు ప్రత్యక్ష కార్యాచరణలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఘనంగా జోసఫ్ తంబి నవదిన ప్రార్థనలు ప్రారంభం


జ్యోతి వెలిగించి నవదిన ప్రార్థనలు ప్రారంభిస్తున్న ఫాదర్లు

ఉంగుటూరు, జనవరి 4 : కృష్ణాజిల్లా పెదఅవుటపల్లిలోని సుప్రసిద్ధ కథోలికా పుణ్యక్షేత్రంలో దైవ సేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి 79వ వర్థంతి మహోత్సవాలకు(తిరునాళ్ల)గురువారం మతగురువులు, గుడిపెద్దల సమక్షంలో అంకురార్పణ జరిగింది. జనవరి 13 నుంచి 15 వరకు అత్యంత వైభవంగా తొమ్మిదిరోజులపాటు నిర్వహించే నవదిన ప్రార్థనలు పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ.ఫాదర్ పాలడుగు జోసఫ్ ఆధ్వర్యంలో గురువులు జ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఏలూరు విజ్ఞాననిలయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిలాసఫీ అండ్ రిలీజియన్ ప్రెసిడెంట్ రెవ.ఫాదర్ పోలిశెట్టి చిన్ను తొలుత పతాకాన్ని, తంబి ఫోటోను తీర్థాలతో సంప్రోక్షణ చేసి ఆశీర్వదించారు. స్థానిక విచారణ గురువులు, సంఘపెద్దలు ఫొటో, పతాకాన్ని వెంటపెట్టుకుని మేళతాళాలతో, టపాసులు పేలుస్తూ, గ్రామ పురవీధులలో ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జోసఫ్ తంబి సమాధివద్ద పతాకావిష్కరణ చేశారు. రెవ.ఫాదర్ పోలిశెట్టి చిన్ను దైవప్రేమ అంశంపై సందేశమిచ్చారు. దైవసేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి ఇతరుల పట్ల సోదర ప్రేమను చూపించటంద్వారా దైవప్రేమను పొందగలిగాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని తోటివారికి సహాయం చేయడంద్వారా దేవుని దరికి చేరుకోగలమని తెలిపారు. ప్రార్థనల్లో ఫాదర్లు గోపు ప్రవీణ్, గోపు అభిలాష్, కచ్చ కిషోర్, మద్దాల రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల విజయవంతానికి సహకరించండి

బ్రదర్ జోసఫ్ తంబి తిరునాళ్లు విజయవంతం చేసేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు సహకారాన్నందించాలని రెవ.ఫాదర్ పాలడుగు జోసఫ్ నేతృత్వంలో గురువారం కృష్ణాజిల్లా ఎస్పీ జాషువాను కలిసి ఉత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా తంబి తిరునాళ్ల ఏర్పాట్లపై ఎస్పీతో చర్చించారు.

కార్పొ'రేట్'ర్లు!

(5వ పేజీ తరువాయి)

షాపులుగా విడగొట్టి విక్రయిస్తుంటే మున్సిపల్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికితోడు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఇక్కడ ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు సహకరించడం విశేషం. స్థానిక ప్రజాప్రతినిధి కుమారుడిని అంటిపెట్టుకుని ఉండే ఒక కార్పొరేటర్‌కు ఈ రహదారి వెంబడి మూడు ప్లాట్లను కేటాయించారని, సదరు కార్పొరేటర్ బయటి వ్యక్తులకు స్థలాన్ని అద్దెకు ఇచ్చి బిర్యానీ పాయింట్లు ఏర్పాటు చేయించాడని అధికార పార్టీ నాయకులే చెప్పుకొంటున్నారు.

ఇదో వింత ఆక్రమణ

వైసీపీ పాలకవర్గ పదవీకాలం త్వరలో పూర్తికానుండటంతో ఎలాగైనా ఈ రహదారి స్థలాన్ని ఆక్రమించేసి సొమ్ము చేసుకునేందుకు పక్కాగా పథక రచన చేశారని తెలుస్తోంది. ఎస్‌బీఐ వెనుకభాగంలోని రహదారి వెంబడి ఫుడ్‌కోర్టు ఏర్పాటుకు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఫుడ్‌కోర్టు ఏర్పాటు చేయాలంటే అధికారికంగా స్థలాన్ని కేటాయించి పాలకవర్గం ఆమోదం తెలిపి, షాపు యజమానుల నుంచి ఎంతమేర అద్దె వసూలు చేయాలనేది నిర్ణయించాకే అధికారికంగా షాపులు కేటాయించాలి, ఈ నగదు మొత్తం మున్సిపాలిటీకి చేరాలి. కానీ, ఇక్కడ అనధికారికంగానే రహదారి స్థలాన్ని ఆక్రమించి, ఫుడ్‌కోర్టు నిమిత్తం షాపులు కేటాయించేయడం గమనించదగ్గ అంశం. ముందు మీరు షాపులు ఏర్పాటు చేసుకోండి, మున్సిపాలిటీ ద్వారా ఒక్కో షాపునకు ఏడాదికి రూ.1,500 చొప్పున పన్ను విధించేలా చేస్తామని, ఒక ఏడాది పన్ను చెల్లిస్తే రెండో ఏడాది నుంచి అధికారికంగా స్థలం సొంతమైపోతుందని అధికార పార్టీ కార్పొరేటర్లు భరోసా ఇవ్వడం గమనించదగ్గ అంశం.

నిరుద్యోగుల నిరసనాగ్ని

(5వ పేజీ తరువాయి)

ప్రశ్నార్థకం చేసేలా ప్రభుత్వం వ్యవహరించటం సరికాదని అన్నారు.

ఒక్కో నిరుద్యోగికి రూ.3 లక్షలు ఖర్చు

నాలుగున్నరేళ్లుగా వలంటీర్ల ఉద్యోగాలు తప్ప మరే ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మోసగించిందని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలకు రూ.5 వేలు వెచ్చించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అవనిగడ్డకు వచ్చి శిక్షణ పొందుతున్నామని, నోటిఫికేషన్ ఇదిగో ఇస్తాం... అదిగో ఇస్తాం అని ప్రభుత్వం మోసకారి మాటలు చెప్పటంతోనే తాము ఇన్నాళ్లు ఆశగా ఎదురుచూశామన్నారు. ఒక్కో డీఎస్సీ నిరుద్యోగి ఈ నాలుగున్నరేళ్లలో కనీసంగా రూ.3 లక్షల మేర శిక్షణ కోసం ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తల్లిదండ్రుల కష్టంతో ఆత్మ గౌరవాన్ని పక్కన పెట్టి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తమ ఊసురు ఉరికేపోదని, ప్రభుత్వం ఇప్పటికైనా దిగి వచ్చి వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కృష్ణా జేసీగా గీతాంజలి శర్మ

» జేసీ అపరాజిత సింగ్ యూపీకి బదిలీ

మచిలీపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. 2022 నవంబరు నుంచి ఆమె కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ ఐపీఎస్ కేడర్‌కు చెందిన దేవేంద్రకుమార్‌ను ఇటీవల ఆమె వివాహం చేసుకున్నారు. తనను ఉత్తరప్రదేశ్ ఐఏఎస్ కేడర్‌గా పంపాలని ఆమె కొంతకాలంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. దీంతో ఆమెను ఉత్తరప్రదేశ్ ఐఏఎస్ కేడర్‌కు మార్పుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆమెస్థానంలో జేసీగా 2020 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన గీతాంజలి శర్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఒకట్రెండు రోజుల్లో ఆమె బాధ్యతలు చేపడతారని కలెక్టరేట్ అధికారులు తెలిపారు.

భవన యజమానులకూ తుపాను పరిహారం!

» రూ. 10 వేలు చెక్కులు అందించిన ఎమ్మెల్యే
» బాధితుల జాబితాలో చక్రం తిప్పిన వైసీపీ నేత

తోట్లవల్లూరు, జనవరి 4 : పక్కా భవనాలను పూరిళ్లుగా చూపి లబ్ధి పొందటంలో వైసీపీ నాయకులు తమదైన మార్కు చూపారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుపానుకు పూరిళ్లు దెబ్బతింటే పరిహారం అందించటం సహజం. అయితే తోట్లవల్లూరు మండలంలో భవనాలను సైతం పూరిళ్లు కూలినట్టుగా చూపి రూ. 10 వేల చొప్పన చెక్కులు అందించిన ఘనత అధికారులకే దక్కింది. డిసెంబరులో సంభవించిన మిచాంగ్ తుపాను పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దెబ్బతిన్న ఇళ్ల గుర్తింపును రెవెన్యూ సిబ్బందికి అప్పగించారు. ఇదిలా ఉంటే ఓ లంక గ్రామంలో పక్కా భవనాలున్న ఐదుగురు యజమానుల పేర్లను బాధితుల జాబితాలో చేర్చి రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్‌కు పంపటంతో వారికి రూ. 10 వేల చొప్పన పరిహారం మంజూరైంది. పెనమకూరులో బుధవారం చెక్కులను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పంపిణీ చేయటంతో గుట్టు రట్టయింది. మొత్తం 14 మందికి చెక్కులు రాగా అందులో ఐదు పక్కా భవనాలున్న వ్యక్తులు ఉన్నట్టు తెలిసింది. ఈ అక్రమాల వెనుక వైసీపీ ప్రజాప్రతినిధి ఉన్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాకలను ఫొటోలు తీసి అధికారులను బురిడీ కొట్టించినట్టు చెబుతున్నారు. అలాగే అగ్ని ప్రమాదంలో పాక్షికంగా దెబ్బతిన్న ఇంటిని తుపానుకు దెబ్బతిన్న ఇళ్ల జాబితాలో చేర్చి పరిహారం అందించారు. ఈ విషయమై తహసీల్దార్ ఎం.కుసుమకుమారిని వివరణ కోరగా.. పూరిళ్లకు మాత్రమే పరిహారం వచ్చిందని, వీటిలో డాబాలు లేవని తెలిపారు. వీఆర్వోలు ఇచ్చిన ఫొటోలను కలెక్టర్‌కు పంపించామన్నారు. ఐలూరులో ఒకటి, దేవరపల్లిలో ఒకటి, భద్రిరాజుపాలెంలో ఒకటి, నార్తువల్లూరులో ఒకటి, పాములలంకలో 10 ఇళ్లు దెబ్బతిన్నట్టు తేలిందన్నారు. ఈ 14 గృహాలకు రూ.1.34 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఐలూరులో ఒక ఇంటిని ప్రత్యక్షంగా పరిశీలించానని, పాములలంకలో వర్షంలో వెళ్లేందుకు వీలు పడలేదని, ఇపుడు పరిశీలిస్తానని తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి


గోపిచంద్ (ఫైల్)

పెనుగంచిప్రోలు, జనవరి 4 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గురువారం ఇద్దరు మృతిచెందారు. ముచ్చింతాల సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుగంచిప్రోలు యాదవ బజారుకు చెందిన గజ్జి గోపిచంద్ (23) అక్కడికక్కడే మృతి చెందాడు. వత్సవాయి మండలం కంభంపాడులో జరిగిన శుభకార్యంలో పాల్గొని ద్విచక్రవాహనంపై వస్తుండగా ముచ్చింతాల సమీపంలో తీవ్ర అస్వస్థతకు గురై బైక్‌పై నుంచి పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై బి.శంకర్ తెలిపారు. 65వ జాతీయ రహదారిపై ముండ్లపాడు క్రాస్ రోడ్డు సమీపంలో జరిగిన మరో ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం కొరిపల్లి గ్రామానికి చెందిన మట్టిపల్లి ముక్తానందు (32) అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు కంటైనర్ వాహనాన్ని నడుపుతూ డివైడర్‌ను ఢీ కొట్టి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు పోలీసులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	92, 100, 111
చికెన్ విత్ స్కిన్	178
చికెన్ స్కిన్‌లెస్	188

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.85

కాటూరు హైస్కూల్‌లో రూ.2.23 లక్షలతో సౌకర్యాల కల్పన

ఉయ్యూరు, జనవరి 4: కాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్, రత్నగ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.2.23 లక్షల వితరణతో తాగునీటి కోసం బోరు పంపు, ఇంటర్నెట్ సౌకర్యాలను రత్నగ్రూప్ అధినేత, లయన్స్‌క్లబ్ సభ్యుడు బోరుకాటి ప్రసాదరాజు శ్యామలాదేవి గురువారం ప్రారంభించారు. కాటూరు స్కూల్‌లో ఒక విద్యార్థినికి, పెద ఓగిరాల హైస్కూల్‌లో మరొక విద్యార్థినికి రూ.13వేల విలువైన రెండు సైకిళ్లు అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎండీ ఇస్మాయిల్, క్లబ్ జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ నూకల సాంబశివరావు, కార్యదర్శి నల్లా శ్రీనివాసరావు, రావులపల్లి సుధాకర్, దినవహి ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాదరాజు, శ్యామలాదేవి దంపతులను హెచ్ఎం తలశిల రమాదేవి, ఉపాధ్యాయులు సత్కరించారు.





పోరంకిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బోడె ప్రసాద్, పెరికీడు, ఉయ్యూరులో కరపత్రాలు పంచుతున్న టీడీపీ నేతలు

తల్లి, చెల్లికే జగన్ న్యాయం చేయలేదు

ఇక ప్రజలకేం చేస్తారు: బోడె ప్రసాద్

పెనమలూరు, జనవరి 4: "ఇటీవల వైసీపీలో అసమ్మతి నేతల తిరుగుబాట్లు, చెల్లి షర్మిల, తల్లి విజయమ్మలు తీసుకున్న నిర్ణయాలతో సీఎం జగన్‌కు మతి చలించింది. దీంతో ఏం చెయ్యాలో పాలుపోక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. జగన్‌రెడ్డి కుంటుంబంలో అసంతృప్తులకు, టీడీపీకి ఏం సంబంధం? తన ఇంటి పంచాయితీని పరిష్కరించుకోలేక తన అసమర్థతను చంద్రబాబుపైకి నెట్టి ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు?" అని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పోరంకి 5వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. అనుమోలు ప్రభాకరరావు, సంగెపు రంగారావు, బోడె సురేంద్ర, ముక్కామల నాని, సలీం, వంగూరు పవన్, రావి రాకేష్ పాల్గొన్నారు.

బోడె హేమ ఆధ్వర్యంలో..

తాడిగడపలో పది రోజులుగా బోడె ప్రసాద్ సతీమణి బోడె హేమ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. తెలుగు మహిళా నేతలు, స్థానికులు ఉన్నారు.

యనమలకుదురులో..

యనమలకుదురులో టీడీపీ నేతలు మొక్కపాటి శ్రీనివాస్, అనంతనేని ఆజాద్, శొంఠి శివరాంప్రసాద్ నేతృత్వంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరంకి కుటుంబరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, తుమ్మల కిషోర్, తమ్ము అశోక్, బలగం నాగరాజు, కళ్యాణపు శ్రీనివాస్, వెలగపూడి శేఖర్, మాచిన శివ, గండికోట శ్రీను, జన్ను నాగరాజు, మల్లంపాటి విజయలక్ష్మి, పండల రజిని, సయ్యద్ షాహీనా తదితరులు పాల్గొన్నారు.

చెత్తపైనే పన్ను వేసిన ప్రభుత్వమిది

హనుమాన్‌జంక్షన్‌రూరల్: "వైసీపీ పాలనలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన శూన్యం. చెత్తపైనా పన్ను వేసిన ప్రభుత్వమిది. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, ఇప్పటి ప్రభుత్వంలో వడ్డింపులను దృష్టిలో పెట్టుకుని భావితరాల భవిష్యత్తు కోసం టీడీపీకి మద్దతు పలకండి. పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం."అని టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వేగిరెడ్డి పాపారావు అన్నారు. టీడీపీ పెరికీడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ మాజీ సభ్యురాలు బేతాళ ప్రమీలారాణితో కలిసి పాపారావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, గొట్టాపు ప్రవీణ్, పోతుల సురేష్, పొత్తూరి రేఖ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

ఉయ్యూరు: సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఉయ్యూరు నగరపచాయతీ పరిధి 262 బూత్‌లో గురువారం మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నజీర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కూనపరెడ్డి వాసు, పట్టణ అధ్యక్షుడు జంపాన గుర్నాథరావులు బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మినీమేనిఫెస్టోలోని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి, ప్రతికుటుంబానికి కలిగే లబ్ధిని వివరించారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక, అవినీతి పాలనతో ప్రజలు విసిగిపోయారని, నిత్యావసరాలతో పాటు అన్ని ధరలు పెరిగి ప్రజ లు ఇబ్బందులు పడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుం టున్నారని తెలిపారు. పార్టీ పట్టణ కార్యదర్శి పంద్రాజు చిరంజీవి పాల్గొన్నారు.

గన్నవరంలో టీడీపీ గెలిచేలా పనిచేయండి

● పార్టీ శ్రేణులతో టీడీపీ మండలాధ్యక్షుడు రాజేశ్వరరావు

హనుమాన్‌జంక్షన్: "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమం ద్వారా టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి. రానున్న ఎన్నికల్లో గన్నవరం సీటును టీడీపీ కైవసం చేసుకునేలా పనిచేయండి." అని టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గురువారం టీడీపీ మండల కార్యాలయంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై సమీక్షా సమావేశంలో రాజేశ్వరరావు మాట్లాడారు. పుట్టా సురేష్, మజ్జిగ నాగరాజు, కలపాల కుమార్, యనమదల వెంకయ్యారావు, యనమదల శ్రీనివాసరావు, కొండపల్లి వెంకన్న, బేత శేషు, వేగే కృష్ణారావు, సూరెడ్డి బెనర్జి, కుమారస్వామి, గలావల్లి సత్యనారాయణ, బాణావతుల శ్రీనివాసరావు, సాయిల నాగేశ్వరరావు, మండాది రవీంద్ర, చలసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె

ఉయ్యూరు, జనవరి 4: తమను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న డిమాండ్‌తో ఉయ్యూరు నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం పదోరోజుకు చేరింది. పాదయాత్రలో ఇచ్చిన హామీలను సీఎం జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చలేదని, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పది రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని సీఐటీయూ నాయకుడు బి.రాజేశ్ ఆందోళన వ్యక్తంచేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతయ్య, రామయ్య, సుజాత, రమణయ్య, శివయ్య ప్రభుత్వ వైఖరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా పేటేటి కిషోర్

విజయవాడ రూరల్, జనవరి 4: ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా పాతపాడు గ్రామానికి చెందిన పేటేటి కిషోర్ నియమితులయ్యారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక ఇబ్రహీంపట్నంలోని కమ్యూనిటీ హాల్‌లో గురువారం జరిగింది. ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఇన్‌చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావులు పేటేటి కిషోర్‌కు నియామక పత్రాన్ని అందించారు.

ఆదర్శ గృహిణికి
అశ్రునివాళి



అనురాగం ఆప్యాయతలను
మా అందరికీ పంచి,
మా ఉన్నతికై అహర్నిశలు
శ్రమించిన మా తల్లి గారు
భువి నుండి దివికేగిన మీరు
లేరన్న నిజం నమ్మలేనిది.
మీ దీవెనలు మాకు
ఎల్లవేళలా ఉండాలని
కోరుకుంటూ...
మీ పవిత్రాత్మకు శాంతి
కలగాలని భగవంతుని
ప్రార్థిస్తూ...

శ్రీమతి పోతినేని వెంకాయమ్మ గారు
భర్త : నారాయణరావు (లేటు)
గన్నవరం
జననం : 25-06-1939 మరణం : 27-12-2023

కుమారుడు- కోడలు :
పోతినేని రామచంద్రరావు-పద్మజ
కుమార్తెలు - అల్లుళ్ళు మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ : ది. 6-1-2024 శనివారం గన్నవరంలోని వెంకటాద్రి నగర్ Opp: MDO Office బుద్ధవరం రోడ్డులోని మా స్వగృహమునందు జరుపబడును. సెల్ : 90522 52831, 94406 42348



హనుమాన్‌జంక్షన్‌లో నిరసన తెలియజేస్తున్న లారీ డ్రైవర్లు

హిట్ అండ్ రన్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: "డ్రైవర్లకు మరణ శాసనంలా మోటారు రవాణా శాఖలో హిట్ అండ్ రన్ చట్టంలో కేంద్ర ప్రభుత్వం సవరణలను చేసింది. వాహనంతో ఢీకొని పారిపోయిన డ్రైవరుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి పదేళ్ల జైలు, రూ.7లక్షలు జరిమానా విధించడం అన్యాయం. వెంటనే చేసిన చట్ట సవరణ వెనక్కి తీసుకోవాలి." అని ఆల్ ఆంధ్రా డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాబురావు డిమాండ్ చేశారు. చట్టసవరణను నిరసిస్తూ గురువారం హనుమాన్‌జంక్షన్‌లోని అసోసియేషన్ కార్యాలయం ఎదుట డ్రైవర్లు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం, హనుమాన్‌జంక్షన్ సర్కిల్ పోలీస్ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రాలను అందించారు. డ్రైవర్లకు సీఐటీయూ బాపులపాడు మండల అధ్యక్షుడు బేత శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. అసోసియేషన్ హనుమాన్‌జంక్షన్ పట్టణ అధ్యక్షుడు ఎ.రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 4: నైతికవిలువలతో కూడిన విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు పేర్కొన్నారు. వేలేరు హైస్కూల్‌లో హెచ్ఎం విజయ్ పర్యవేక్షణలో మానవత ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. 6నుంచి 9వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారంగా నగదు, ప్రశంసాపత్రం, మెమెంటోలు అందజేశారు. మానవత అధ్యక్షుడు కూరెళ్ల సుభాచారి, కార్యదర్శి కళ్లేపల్లి నారాయణరావు, కొట్నాని రామచంద్రరావు, జన్యావుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడే చూడండి
కంకిపాడు:
శ్రీవిజయలక్ష్మీ టాకీస్
2K 3D A/C dts



రోజూ 4 ఆటలు :
11-30AM, 2-45PM,
06-30PM, 09-45PM

రైల్వేగేటు మూతతో ఇక్కట్లు

● ఇబ్బంది పడుతున్న స్థానికులు, రైతులు, కార్మికులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 4: జాతీయ రహదారి నుంచి రంగన్నగూడెం, మల్లవల్లి పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారిలోని వీరవల్లి వద్ద ఉన్న రైల్వేగేటు ప్రతి నెలలో కొన్ని రోజుల పాటు మూసేస్తున్నారు. దీంతో స్థానికులు, రైతులు, పారిశ్రామికవాడకు వెళ్లే కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. వీరవల్లిలోని ఎల్.సీ. నెం 331రైల్వే గేటు మరమ్మతుల కోసమని గత నెలలో 5రోజుల పాటు మూసివేశారు. ట్రాక్ అత్యవసర మరమ్మతుల దృష్ట్యా ఈనెల 5 నుంచి మూడు రోజులపాటు మూసివేస్తున్నామని వీరవల్లి, రంగన్నగూడెం పంచాయతీలకు గురువారం నోటీసులు పంపారు. ప్రస్తుతం చెరకు సీజన్ ముమ్మరం కావడంతో వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడేనికి చెందిన వందలాది ఎకరాల్లో పంటను ఎస్.ఎన్.పాలెంవద్ద గల లోడింగ్ పాయింటుకు చేర్చేందుకు, ఆయిల్‌పామ్ పంటను అంపాపురం వద్ద గల ఫ్యాక్టరీకి తరలించేందుకు 10కిలో మీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా మరమ్మతులంటూ గేటు మూసి వేయడమేమిటంటూ రైతులతో పాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 5కిలో మీటర్ల దూరంలోగల కోడూరుపాడు వద్ద గల అండర్‌టన్నెల్ నుంచి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. చెరుకు, వ్యవసాయ ఉత్పత్తులతో వెళ్లే వాహనాలు రేమల్లె, వేలేరు మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. అసిస్టెంట్ ఇంజనీర్ రైల్వేస్ సంతోష్‌కుమార్‌ను వివరణ కోరగా తనకు తెలియదని, పీడబ్ల్యూఐ రైల్వేస్ నూజివీడు వై.చిన్నయ్యను సంప్రదించాలని ఫోన్‌కట్ చేశారు. చిన్నయ్య ఫోన్‌కు చేయగా రైల్(రైల్ టు లైన్) మారుస్తున్నామని రెండు,మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

రైల్వే అధికారులు వివిధ కారణాలు చెబుతున్నారు

వీరవల్లి వద్ద గల రైల్వేగేటు ప్రతి నెలా ఎందుకు మూసేస్తున్నారని రైల్వే అధికారులను ఫోన్‌లో అడిగితే వివిధ కారణాలను చెబుతున్నారు. సెంట్రల్ రైల్వే డీఈ మహన్‌ఉపాధ్యాయతో మాట్లాడితే త్వరితగతిన పనులు పూర్తిచేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఏఈ సంతోష్ కుమార్ మరోకారణం చెబుతున్నారు.

– ఆళ్ల గోపాలకృష్ణ, టీడీపీ నాయకుడు, రంగన్నగూడెం



గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవ్

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్లం వెంకటేశ్వరరావు హెచ్చరిక

గన్నవరం, జనవరి 4: అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నా గురువారం కూడా కొనసాగింది. ధర్నాలో కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకూ అంగన్వాడీలు పోరాటం కొనసాగించాలని, పాలకులకు సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. ఓడ ఎక్కే ముందు ఓడ మల్లన్న దిగాక బోడి మల్లన్న అన్న చదనంగా జగన్ తీరు ఉందన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు పూర్తిగా విస్మరించారన్నారు. తెలంగాణా ప్రభుత్వం కన్న ఎక్కువ జీతం ఇస్తానని ప్రగల్భాలు పలికి ఆచరణలో మోసం చేశారన్నారు. రమా, శాంత, లక్ష్మి, సాంబ, సీతారామరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అనఘాష్టమి వ్రతం

గన్నవరం, జనవరి 4: కేసరపల్లి శివారు గణపతి సచ్చిదానందస్వామి పంచతత్వ గురుపాదుక ఆశ్రమంలో గురువారం సామూహిక అనఘాష్టమి వ్రతాన్ని 108 దంపతులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. తొలుత గురు దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు నిర్వహించి అక్కడ నక్షత్ర హోమం చేశారు. ఆశ్రమ చైర్మన్ గొంది రాజశేఖర్, మూల్పూరి మాధవన్, సుధాకర్, రామ్మోహన్‌రావు, ఆలయ పూజారి నవీన్ కుమార్, ఆశ్రమ నిర్వాహకుడు రామ్మోహన్‌రావు దంపతులు వ్రతం చేశారు.

ఉయ్యూరు: గండిగుంట గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ్య ఆవరణలో మార్గశిర బహుళ అష్టమిని పురస్కరించుకుని గురువారం అనఘాష్టమి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉయ్యూరు, గండిగుంట పరిసర గ్రామాల భక్తులు వ్రతంలో పాల్గొన్నారు. 300మందికి పైగా అన్న సమారాధన చేశారు. మేనేజింగ్ ట్రస్టీ మంజుల, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

హనుమాన్‌జంక్షన్, జనవరి 4: అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న మహిళను గురువారం హనుమాన్‌జంక్షన్ ఎస్సై జనార్దన్ అరెస్టు చేశారు. ఆమె వద్ద 9 క్వార్టరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగొలనులో తిప్పనగుంట రోడ్డులో తిప్పనగుంట గ్రామానికి చెందిన సాయిల అరుణకుమారి తన బడ్డీకొట్టులో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడిచేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహిళపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై జనార్దన్ తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

గన్నవరం, జనవరి 4: చిన అవుటపల్లి సమీపంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు బోయపాటి వెంకట సుబ్బయ్య, వెంకట సుబ్బమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు బోయపాటి సీతారామయ్య, శ్రీమన్నారాయణ గురువారం అన్నదానం నిర్వహించారు. వృద్ధుల మందుల కొనుగోలుకు నగదును అందజేశారు.

ఎస్ఎన్ పాలెంలో మాక్ పోలింగ్

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 4: ఈవీఎంలపై ఓటేయడంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ అసిస్టెంట్(రెవెన్యూ) వెంకట్రావు సూచించారు. ఎస్ఎన్ పాలెంలోని పోలింగ్ కేంద్రంలో గురువారం బీఎల్వో రేవతి, వెంకట్రావు పర్యవేక్షణలో రాజకీయపార్టీల ప్రతినిధులతో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఓటు వేయడం, శబ్దం వచ్చాక ఎవరికి ఓటు వేశామో కనిపించడంపై అవగాహన కల్పించారు. కంపసాటి కొండలరావు, చెన్నుబోయిన వెంకటనారాయణ, మేకల సాంబశివరావు పాల్గొన్నారు.

జాకీరా సుల్తానాకు సావిత్రీబాయి పూలే ప్రతిభ అవార్డు



అవార్డు అందుకుంటున్న జాకీరా సుల్తానా

గన్నవరం, జనవరి 4: ముస్తాబాద నవభారత్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జాకీరా సుల్తానా సావిత్రీ బాయి పూలే ప్రతిబా అవార్డును అందుకున్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో కేవీఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ నిర్వాహకులు అవార్డు అందించి, సత్కరించారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూల బొకేలు అందజేసి సత్కరించి అభినందనలు తెలిపారు. వీసీఎస్ అండ్ టీప గవర్నింగ్ బాడీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, లక్ష్మి, పాఠశాల కరస్పాం డెంట్ షేక్ ఇమాం, ఉపాధ్యాయులు హసీ నా, అశోక్ రాణి, జయశ్రీ, విజయలక్ష్మి, సునీత, రూప, రామభద్రరాజు, రామరాజు పాల్గొన్నారు.



విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్

వన్‌టౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్	విజయవాడ : ఊర్వశిఐనాక్స్ (7 PM Show)
పాయకాపురం : తారాస్క్రీన్స్	మచిలీపట్నం : శ్రీరామరాజు
ఉయ్యూరు : జి3శ్రీనివాస	గుడివాడ : బొమ్మరిల్లు
కైకలూరు : జి3విజయలక్ష్మీ	నందిగామ : జి3మయూరి
నూజివీడు : సత్యనారాయణ	తిరువూరు : వెంకటేశ్వరప్యాలెస్
ఇబ్రహీంపట్నం : బాలాజీఐకానియా	మైలవరం : మినిసంఘమిత్ర

LIGHT HOUSE CINE MAGIC release
Cell : 760 101 28 38

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777, 99854 11733,
99854 09286, 99854 09587

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-181852

HOUSE FOR SALE
» దేవినగర్, 3వ రోడ్‌లోని 159 గజాల డబుల్ బెడ్ రూం ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. నియర్ కోదండరామ ఆలయం. సెల్ : 77023 96675
AJB - 181652

PLOTS FOR SALE
» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో Open Plots, అపార్టుమెంట్స్ మరియు ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999
AJB - 086044

WANTED
» మెట్రోపాలిటన్ హోటల్ విజయవాడ వారికి స్టాఫ్ కావలెను. హౌస్ కీపింగ్, ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్, నార్త్ ఇండియన్ చెఫ్, కిచెన్ హెల్పర్స్, FNBS బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, EDP, ట్రాక్టర్ డ్రైవర్ ఆకర్షణీయమైన జీతం సంప్ర. సెల్ : 7288 88 5598
AJB - 1291

DISTANCE EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ : 100% పాస్ గ్యారంటీ ISO 9001 : 2015 Certified APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, MBA, MCA, Cell: 99493 08940
AJB-181659

TOURS & TRAVELS
★ ఇండియన్ రైల్వే అయోధ్య రామ మందిరం ప్రత్యేక రైలు. కాశీ, ప్రయాగ్‌రాజ్ లతో పాటుగా, ఫిబ్రవరి 8న. 7రోజులు భోజనం వసతి, టూర్ మేనేజర్ మొత్తము రూ. 16,400/-. ఫోన్ నంబరు : 7876101010.
www.RAILTOURISM.COM
AJI-1285

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ.290/- 30% EXTRA

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద్,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎన్.ఎస్.నగర్, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240, కృష్ణలంక : 99854 09587

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	92, 100, 111
చికెన్ విత్ స్కిన్	178
చికెన్ స్కిన్‌లెస్	188

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.85

వ్యాన్ ఢీకొని తరకటూరు వాసి దుర్మరణం



కూచిపూడి, జనవరి 4 : మండల పరిధిలోని నిడుమోలు గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గూడూరు మండలం తరకటూరు గ్రామానికి చెందిన బాదర్ల బ్రహ్మం (53) మృతి చెందినట్లు ఏఎస్సై సయ్యద్ అబ్దుల్ విక్రమ్ తెలిపారు. వ్యక్తిగత పనులపై నిడుమోలు గ్రామం వచ్చి బ్రహ్మం సైకిల్‌పై తిరిగి స్వగ్రామం వెళ్తుండగా, వెనుక నుంచి అతివేగంగా వ్యాన్ వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సమీప బంధువులు చెన్నకేశవ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

వైభవంగా పైడమ్మ జలవిహారం



పెడన, జనవరి 4 : అంగరంగ వైభవంగా జరుగుతున్న పెడన పైడ మ్మ తల్లి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి తెప్పోత్సవం నిర్వహించారు. హంస వాహనంపై అధిరోహింప చేసి ఆమె వెలసిన పైడమ్మ చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. త్రిలోక సంచారానికి గుర్తుగా చెరువు చుట్టూ మూడు సార్లు జల విహారం చేశారు. తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు ఈ అపూర్వ ఘట్టాన్ని కనులారా వీక్షించి తరించారు. ఈవో టి.వి.వి. మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందనరావు, ఆశాది దాసు లీలాప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు తోట సాంబశివరావు, శ్రీకాకుళపు సుబ్బారావు, చాకరజాముల భగవాన్, చిల్లిముంత శ్రీనివాసరావు, సిరివెళ్ళ వెంకట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జాతర ఉత్సవాలు 11వ రోజైన శుక్రవారంతో ఉత్సవాలు ముగుస్తాయి.

న్యాయవాదుల రిలే దీక్షలు కొనసాగింపు



మచిలీపట్నం టౌన్ : ప్రజల హక్కులను కాలరాసే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయాలంటూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం నిర్వహిస్తున్న రిలే దీక్షలు గురువారం నాటికి 17వ రోజుకు చేరుకున్నాయి. సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు, ఉపాధ్యక్షుడు మట్టా వెంకట సుబ్బారావు, సీనియర్ న్యాయవాదులు మహమ్మద్ రఫీ, నెహ్రూ, సదాశివరావు, రామకృష్ణ, జి. శ్రీనివాస్, శాయన సుధాకర్, డి. పోతురాజు, అజ్మతున్నీసా, లావణ్య, నవీన, రోజా తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి యోగా



మచిలీపట్నం టౌన్ : ఆరోగ్యవంతమైన సమాజానికి యోగా ఎంతో దోహద పడుతుందని యోగా దమయంతి (రుషికేష్) అన్నారు. మచిలీపట్నం యోగసభ ఆధ్వర్యంలో గురువారం యోగ సాధకులు ర్యాలీ నిర్వహించారు. చింతగుంటపాలెం యోగా మందిరం నుంచి కోనేరుసెంటర్ మీదుగా గాంధీనగర్‌లోని ఉదయపు నడక మిత్ర మండలి వరకు ర్యాలీ జరిగింది. యోగా గురువు దమయంతి సందేశమించారు. యోగా గురువులు గురునాథ బాబు, మహాలక్ష్మి, పల్లపోతు సీతారామకృష్ణ, చింతయ్య, వడ్డి శ్రీనివాస్, రమేష్, వి.వి. మధు, ఆర్.డి. ప్రసాద్, రాజకుమారి, రేఖ, సునంద, స్వర్ణలత, వరలక్ష్మి, మృత్యుంజయుడు తదితరులు పాల్గొన్నారు.

16వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు



మచిలీపట్నం టౌన్ : జీతాలు పెంచాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే దీక్షలు గురువారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి. ఉద్యోగుల జిల్లా సంఘం నాయకులు శివ నాగరాజు, పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగులు పాటలు పాడి తమ నిరసన తెలిపారు. ఈ రోజు దీక్షల్లో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలసి వచ్చి ప్రభుత్వ విధానాలపై నినాదాలు చేశారు.

రోగికి జనసేన ఆర్థిక సాయం



మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం విశ్వబ్రాహ్మణ కాలనీలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోలిమెట్ల పద్మావతికి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. భర్తను కోల్పోయి పేదరికం అనుభవిస్తున్న పద్మావతికి సాయం అందించారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమీర్, వంపుగడల చౌదరి, జన్ను నాగరాజు, మోకా రవి, చిరంజీవి, పృధ్వి రాజేష్ పాల్గొన్నారు.

ఆక్వా రంగ ప్రముఖుడు శ్రీనివాస్ కన్నుమూత



చల్లపల్లి : సాగర్ ఆక్వా ఇండ్రస్ట్రీస్ అధినేత, ఏబీసీ ఫీడ్స్ యజమాని తలశిల శ్రీనివాస్(55) బుధవారం రాత్రి గుండెపోటుతో చల్లపల్లి అగ్రహారంలో మృతి చెందాడు. గురువారం అంతిమయాత్ర నిర్వహించారు. నాగాయలంకకు చెందిన శ్రీనివాస్ గత కొన్నేళ్ల క్రితం చల్లపల్లి వచ్చి ఆక్వా పరిశ్రమ నడుపుతూ చల్లపల్లిలో స్థిరపడ్డారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆక్వా రంగ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

షర్మిలతో వైసీపీకి నష్టం లేదు

● కొడాలి నాని బీరాలు

గుడివాడ : వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికతో వైసీపీకి వచ్చే ఇబ్బంది, నష్టం ఏమి లేదని, ఆమె ప్రభావం ఉండబోదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరితే వైసీపీ ఓటు ఏమి చీలదని, పురందేశ్వరీ బీజేపీలో చేరితే టీడీపీ ఓటు చీలిందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కుయ ఒక శాతం ఓటు బ్యాంకు కూడా లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కుటుంబాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు.

నేడే చూడండి
కంకిపాడు :
శ్రీవిజయలక్ష్మీ టాకీస్
2K 3D A/C dts



రోజూ 4 ఆటలు :
11-30AM, 2-45PM,
06-30PM, 09-45PM







అంగలూరులో వృద్ధురాలికి కరపత్రాలు అందజేస్తున్న వెనిగండ్ల రాము

చల్లపల్లిలో కరపత్రాలు అందజేస్తున్న మోర్ల శివ తదితరులు

గుర్విందపల్లిలో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో

చంద్రబాబుతోనే సర్వతోముఖాభివృద్ధి

● బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము

గుడ్లవల్లేరు, జనవరి 4 : ప్రజలకు మంచి భవిష్యత్, రక్షణ కావాలంటే చంద్రబాబుకు అధికారం ఇవ్వాలని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. అంగలూరు గ్రామంలో జనసేన, టీడీపీ కార్యకర్తలతో కలసి బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, సాయిన పుష్పావతి, తూము పద్మజ, మేకా వెంకటేశ్వరరావు, బొర్రా ధన కోటేశ్వరరావు, గొట్టిపాటి గోపాలకృష్ణ, రాజు , లింగం చిట్టిబాబు, గురుప్రసాద్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పేర్ని జగన్, సందు పవన్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండల టీడీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నారాయణరావు నగర్‌లోని 67వ బూత్ పరిధిలో నిర్వహించారు. చంద్రబాబునాయుడు గతంలో ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకువివరించారు. క్లస్టర్ ఇన్‌చార్జి మోర్ల శివ, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, పట్టణ అధ్యక్షుడు షేక్ నబీఘోరి, మోర్ల ప్రసాద్, తోట సంధ్యారాణి, మేడికొండ రవిబాబు, కొఠారి సత్యం, మహమ్మద్ బుడే, షేక్ నాగూర్, మోహన్‌రావు పాల్గొన్నారు. **పామర్రు :** అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టీడీపీ, జనసేన పార్టీలు ముందుకు వెళ్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార్‌రాజా అన్నారు. పామర్రు 14వ వార్డులో గురువారం టీడీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. పరసా సుబ్రమణ్యం, మంతెన రామాంజనేయులు, వీరంకి వెంకటేశ్వరరావు, కేదరాశి పల్లి శ్రీనివాసరావు, అల్లంశెట్టి సురేష్, నందిపు నాగేంద్రం, శీలం చింతయ్య కార్యకర్తలు పాల్గొన్నారు. **కోడూరు :** బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురువారం కోడూరు 187వ పోలింగ్ బూత్ పరిధిలో నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బూత్ ఇన్‌చార్జ్ మోర్ల మాణిక్యాలరావు, పిల్లి మల్లిఖార్జునరావు, మేక రమేష్, మహమ్మద్ ఇమ్రాన్, పెద్ది వెంకటేశ్వరరావు, సిద్దయ్య, రాము, కాటూరి రవి, బండే వెంకటేశ్వరరావు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** గుర్విందపల్లిలో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు గుమ్మడి కోటేశ్వరరావు, కార్యదర్శి సీహెచ్ నాగరాజు, బూత్ కన్వీనర్ టి ఆదిశేషు, చింతపల్లి వెంకటేశ్వరరావు, మట్టా అమృతబాబు, వల్లే నాగరాజు, వీరంకి వరహాలరావు, కాకాని సుధారాణి, అప్పారావు, నరేష్ పాల్గొన్నారు.



కోడూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు



ర్యాలీకి జెండా ఊపుతున్న దింట్యాల, తరలివెళ్తున్న టీడీపీ శ్రేణులు

జగన్‌రెడ్డి ప్రభుత్వానికి అన్ని వర్గాలు వ్యతిరేకమే : గోపీచంద్

మచిలీపట్నం టౌన్ : జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు, వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ తెలుగురైతు అధికార ప్రతినిధి గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు త్వరలో పలువురి రాజీనామా చేసి మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి, సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని భావించిన ఎమ్మెల్యేలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికే ఉద్యోగులు, న్యాయవాదులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మునిసిపల్ వర్కర్లు వివిధ కార్మిక వర్గాలు రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వంపై వ్యతిరేకతను చాటిచెబుతున్నారన్నారు. టీడీపీ ప్రచార కార్యదర్శి పి.వి.ఫణికుమార్, తెలుగు యువత మచిలీపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు సలీం, నాయకులు వి.మహేష్, పిన్నింటి అయ్యప్ప, కొల్లిపర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ సదస్సుకు టీడీపీ శ్రేణులు

గుడివాడ : టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన జయహో బీసీ సమావేశానికి గుడివాడ నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు జెండా ర్యాలీ ఊపి ప్రారంభించారు. మజ్జాడ నాగరాజు, దేవరపల్లి కోటి, సింగాల రాధాకృష్ణ, సాంబయ్య, మనిముక్కు వేణు, అంగడాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ రూరల్ :** గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు గ్రామానికి చెందిన టీడీపీ బీసీ నాయకులు గురువారం 100 మందికిపైగా మంగళగిరిలో జరిగే బీసీ సదస్సుకు తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ, తెలుగుదేశం నాయకులు గుత్తా శివరామకృష్ణ తదితరుల ప్రోద్బలంతో బీసీ సదస్సుకు వెళ్లారు. **మచిలీపట్నం టౌన్ :** విజయవాడలో జరిగిన బీసీ జయభేరికి పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు మచిలీపట్నం నుంచి తరలివెళ్ళారు. వ టీడీపీ బీసీ సెల్ కన్వీనర్ గోకుల శివ ఆధ్వర్యంలో లంకే శేషగిరి, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, బత్తిన దాసు, ఊకంటి రాంబాబు, అంగర తులసి, బత్తిన నాగరాజు తదితరులు తరలివెళ్లారు.



బెదిరింపు నోటీసు ప్రతులు దహనం చేస్తున్న అంగన్వాడీలు



పామర్రులో ఆటలాడి నిరసన



ఆర్టీసీ బస్సులు తుడుస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీల వినూత్న నిరసనలు

● మొవ్వలో బెదిరింపు నోటీసులు దహనం
● బంటుమిల్లిలో ఆర్టీసీ బస్సులు తుడిచి నిరసన

కూచిపూడి : సమ్మె విరమించి జనవరి 5వ తేదీలోపు విధులకు హాజరుకావాలని, లేనట్లైతే చర్యలు తీసుకుంటామని ఇచ్చిన నోటీసు ప్రతులను అంగన్వాడీలు గురువారం దహనం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నోటీసులకు భయపడేది లేదని తేల్చి చెప్పి 23వ రోజు కూడా మొవ్వ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మొవ్వ, చల్లపల్లి, ఘంటసాల మండలాల కార్యకర్తలు, ఆయాలు ధర్నా నిర్వహించారు. **పామర్రు :** అంగన్వాడీ సమస్యల పరిష్కరం కోసం రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చే వరకూ తమ పోరాటం కొనసాగిస్తామని అంగన్వాడీల సంఘం మండల అధ్యక్షురాలు కైలే రత్నశ్రీ అన్నారు. పామర్రులో అంగన్వాడీలు చేస్తున్న నిరసన గురువారం 24వ రోజుకు చేరింది. నిరసన కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆటలు పాటలతో నిరసన వ్యక్తం చేశారు. కొడాలి ఉమారాణి, పద్మ, జ్యోతి, చిన్నారి, సీఐటీయూ నాయకులు గంగాధర్ ప్రసాద్, నాగభూషణం, విల్సన్ తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో భాగంగా గురువారం ఆర్టీసి బస్సులు తుడిచి నిరసన తెలిపారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి తమ న్యాయమైన కోరికలు తీర్చకపోతే ఆర్టీసి బస్సులు దుమ్ము దులిపినట్లుగా ప్రభుత్వ దుమ్ము దులుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మాజేటి శివశ్రీనివాసరావు, బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



కార్యకర్త రాంబాబు అంతిమయాత్రలో పాడె మోస్తున్న కుమార్‌రాజా

పార్టీకి కార్యకర్తలే బలం : కుమార్ రాజా

పెదపారుపూడి : టీడీపీకి నాయకులు, కార్యకర్తలే బలమని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. వెంట్రప్రగడ గ్రామంలో టీడీపీ నాయకుడు జాజుల రాంబాబు గుండెపోటుతో మృతి చెందగా, భౌతికకాయానికి గురువారం వర్ల కుమార్ రాజా పూలమాల వేసి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), గ్రామ పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవి, యాదవ సంఘం నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు ఆర్వో ప్లాంట్ వితరణ

మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం నోబుల్ కాలనీలోని కెఎస్‌హెచ్ బాయ్స్ హాస్టల్‌కు గురువారం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 30 వేల విలువ గల ఆర్వో ప్లాంట్ అందజేశారు. మైత్రి ఫౌండేషన్ సభ్యుడు, ఎస్సై రాజేష్, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు కె. వేణు కుమార్, కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వాలి

పెడన : నియోజకవర్గంలో సమస్యాత్మక,అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వాలని ముడా వైస్‌చైర్మన్, పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారిణి కె.రాజ్యలక్ష్మి పోలీసు అధికారులను కోరారు. పెడన సర్కిల్ పరిధిలోని పెడన, బంటుమిల్లి, గూడూరు, కృత్తివెన్ను మండలాల పోలీసు అధికారులతో పోలింగ్ కేంద్రాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వసతుల కల్పనపై దృషి సారించాలన్నారు. తహసీల్దార్ పి. మధుసూదనరావు, సీఐ ఎండి హబీబ్ బాషా, ఎస్ఐలు రవిచంద్రకుమార్, గణేష్‌కుమార్, పైడిబాబు, శేషుకుమార్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ వేధింపులకు గురిచేస్తున్నారంటూ ఎమ్మెల్యేకు ఫిర్యాదు

కూచిపూడి, జనవరి 4 : ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి వేధింపులకు గురి చేస్తున్నారని, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని కోరుతూ మొవ్వ వివిఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గత రెండు రోజులుగా మొవ్వ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ప్రిన్సిపాల్ వేధింపులపై ఎమ్మెల్యేకు పిర్యాదు చేశారు. సెలవు దినాల్లో సైతం కాలేజీకి రావాలని ఒత్తిడి చేస్తున్నారని, పని వేళలు పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అత్యవసర సమయాల్లో సైతం సెలవులు మంజూరు చేయటం లేదని, హెల్త్ కార్డులు ఇవ్వటం లేదని, మానసికంగా వేధిస్తున్నారంటూ ఎమ్మెల్యేకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. టి.శ్రీకాంత్, మంజుల, కరుణ శ్రీ, రఫియా, రజనీకాంత్, వెంకటేశ్వర్లు, అశోక్, వెంకయ్య, సునీత, రత్నకుమారి, శివనాగేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

కావాలనే తనపై నిందలు : ప్రిన్సిపాల్

ఈ విషయమై ప్రిన్సిపాల్ మాధవిని వివరణ కోరగా, అధ్యాపకులు కావాలనే తనపై నిందలు మోపి తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరి చర్యల వల్ల విద్యార్థుల హాజరు శాతం కూడా తగ్గిందన్నారు. నాక్ బృందం వస్తున్న నందర్భంగా కళాశాలను అప్రతిష్ట చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, కళాశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అగ్నిబాధితులకు సాయం

మచిలీపట్నం టౌన్ : వేర్వేరు అగ్నిప్రమాదాల్లో సర్వం కోల్పోయిన బాధితులకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సాయం అందించారు.

నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, బియ్యం, దుస్తులు, నగదు అందచేశారు. చింతగుంటపాలెంలో పుట్టి బాబూరావు, పెదపట్నం ఎస్సీ కాలనీలో వృద్ధురాలు తోకల దేవమణికి సాయం అందించారు. లంకిశెట్టి నీరజ, బాలాజీ, మాదిరెడ్డి బాబా, హేమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడులు

కోడూరు : కోడూరులో బెల్టు షాపులపై ఎస్సై వి.రాజేంద్ర ప్రసాద్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఉల్లిపాలెం రోడ్డులో బ్రాందీ షాపు పక్కనే ఉన్న షాపులో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడి చేసి 30 మద్యం సీసాలను స్వాధీనపర్చుకుని నిర్వాహకుడు బచ్చు గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రైటర్ చందు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు - నేడు పనులపై విచారణ

మోపిదేవి : నాడు - నేడు పనుల్లో అవకతవకలపై గురుకుల సొసైటీ ఉన్నతాధికారి బీసీ గురుకుల పాఠశాలలో విచారణ నిర్వహించారు. గురుకుల సొసైటీ అసిస్టెంట్ సెక్రటరీ టి. నాగేశ్వరరావు పాఠశాలకు విచ్చేసి కోసూరు వారిపాలెం గ్రామానికి చెందిన కోసూరు కృష్ణమూర్తి చేసిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించారు. ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ఫిర్యాదుదారుల నుంచి రాతపూర్వకంగా స్టేట్‌మెంట్ రికార్డులు చేసుకున్నారు. నివేదికలను సొసైటీ సెక్రటరీకి పంపనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ వీర రవి, ఏఈ రాంబాబు ఉన్నారు.

సింగిల్ నెంబర్ లాటరీ బుకీ అరెస్టు

చల్లపల్లి : రామానగరంలో సింగిల్ నెంబర్ లాటరీ బుకింగ్ నిర్వహిస్తున్న ముచ్చు రామ సుబ్బారావును అరెస్టు చేసినట్లు ఎస్సై సిహెచ్. చిన్నబాబు తెలిపారు. నిందితుడి వద్ద నుంచీ రూ.18వేల 730 స్వాధీనం చేసుకుని, ఫోన్, బైక్ సీజ్ చేసినట్లు చెప్పారు. బుకీని విచారించగా లాటరీ నిర్వహణలో చల్లపల్లికి చెందిన పసుపులేటి లీలాకృష్ణ ప్రధాన పాత్రధారుడు కావడంతో అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్

వన్‌టౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్	విజయవాడ : ఊర్వశిఐనాక్స్ (7 PM Show)
పాయకాపురం : తారాస్క్రీన్స్	మచిలీపట్నం : శ్రీరామరాజు
ఉయ్యూరు : జి3శ్రీనివాస	గుడివాడ : బొమ్మరిల్లు
కైకలూరు : జి3విజయలక్ష్మీ	నందిగామ : జి3మయూరి
నూజివీడు : సత్యనారాయణ	తిరువూరు : వెంకటేశ్వరప్యాలెస్
ఇబ్రహీంపట్నం : బాలాజీఐకానియా	మైలవరం : మినిసంఘమిత్ర

LIGHT HOUSE CINE MAGIC release
Cell : 760 101 28 38

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-181852

PLOTS FOR SALE
» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో Open Plots, అపార్టుమెంట్స్ మరియు ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999
AJB - 086044

WANTED
★ ఎలక్ట్రికల్ బైక్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న నెట్‌వర్క్ మార్కెటింగ్ లీడర్లు కావలెను. ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూం పెట్టుకునే అవకాశం కలదు. సంప్ర॥ 77022 79912
AJY_622096

★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/పేషంట్‌లను / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని, వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం జీతం 20K ఫోన్:8977639662, 8977639663
AJH-13256

DISTANCE EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ : 100% పాస్ గ్యారంటీ ISO 9001 : 2015 Certified APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, MBA, MCA, Cell: 99493 08940
AJB-181659

TOURS & TRAVELS
★ ఇండియన్ రైల్వే అయోధ్య రామ మందిరం ప్రత్యేక రైలు. కాశీ, ప్రయాగ్‌రాజ్ లతో పాటుగా, ఫిబ్రవరి 8న. 7రోజులు భోజనం వసతి, టూర్ మేనేజర్ మొత్తము రూ. 16,400/-. ఫోన్ నంబరు : 7876101010. WWW.RAILTOURISM.COM
AJI-1285

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737